# శ్రీ గురుచరిత్ర

## పారాయణ గ్రంథము



సూరపరాజు రాధాకృష్ణమూర్తి



# 1. జ్ఞానకాండ

గురువారము

## గురుగ్రంథము

శ్రీ గణేశునకు ప్రణవ స్వరూపునకు నమస్కారము. కలియుగ దైవము ఏడుకొండలపై నెలకొన్న కృపాజలనిధి అయిన శ్రీ వేంకటేశ్వరునకు నమస్కారము. శ్రీ దత్తాత్రేయునకు నమస్కారము. శ్రీ శ్రీపాద శ్రీ వల్లభునకు నమస్కారము. శ్రీ నృసింహ సరస్వతీ స్వామికి నమస్కారము. శ్రీ సమర్థ సద్గురు సాయినాథునికి నమస్కారము. నిలిచిన నిలువున నిఖిలదేవతలకు నెలవైన దేవతల గని సాయి. ఆయనకు చేసిన నమస్కారము సర్వదేవ నమస్కారము. సాయీ, నీకిదే మరల నా నమస్కారము.



గురువు బ్రహ్మ. గురువు విష్ణువు. గురువు మహేశ్వరుడు. త్రిమూర్తులు ఒక్క మూర్తిగా అయిన దేవుడు దత్తాత్రేయుడు, తురీయుడు. సృష్టి స్థితి లయములకు సాక్షి మాత్రుడు. అత్రి అంటే మూడు కాని, మూడు అవస్థలు లేని ఒకే అవస్థితి. అదే ఆత్రేయము. జాగ్రత్స్వప్న సుషుప్తులయందు పరచుకున్న ఒకే చైతన్యము. పరబ్రహ్మము.

అవతార భారమంతా ఎప్పుడూ విష్ణుమూర్తిదే. దుష్టశిక్షణ శిష్టరక్షణ చేసి ధర్మసంస్థాపన చేయవలసిన అవసరం కలిగినపుడల్లా అవతరించే దేవుడు విష్ణువు. ఆ విష్ణువుతో కలిసి బ్రహ్మమహేశ్వరులు అవతరించిన దేవుడు దత్తదేవుడు. గడచిన యుగాలలో దుష్టశిక్షణ కష్టకార్యం కాదు. ఎందుకంటే, హిరణ్యాక్ష హిరణ్యకశిపులను, రావణ కుంభకర్ణులను, శిశుపాలాదులను మాత్రము సంహరించడంతో ఆపని ముగిసేది. రాబోయే కలియుగంలో దుష్టశిక్షణ కార్యం ఒకరిద్దరితో ముగిసేది కాదు. ఒకరికి మించిన పనికూడా నేమోనని ముగ్గురు ఒకటై దత్తావతారం ధరించారు, ముందుచూపుతో త్రేతాయుగంలోనే. మునుపటివలె కలిలో దుష్టులను సంహరించడానికి మొదలుపెడితే ఎవరూ మిగలరు. ఈ కాలంలో లోకాన్ని మంచిచేసుకోడమే ఏ దేవుడైనా చేయగలిగింది. ఆ మంచి చేసుకోడానికి, మంచి చేయడానికే దత్తావతారం.

పాపంతో, దాని ఫలితమైన తాపంతో, దైన్యం చెందిన లోకాన్ని



## నామధారకుడు గాణగాపురానికి బయలుదేరుట

త్రిమూర్తి స్వరూపుడైన దత్తాత్రేయుని అవతారమైన శ్రీ నృసింహ సరస్వతి తన భక్తులకు కామధేనువు. కల్పవృక్షము. వారి లీలలు విన్న నామధారకుడనే బ్రాహ్మణుడు స్వామివారి పవిత్రక్షేత్రం గాణగాపురానికి బయలుదేరాడు. స్వామివారి పాదపద్మాలను దర్శించి తరించాలన్న కోరికతో నడుస్తున్న నామధారకుని అడుగులు ఉత్సాహంతో ఉరకలు వేయవలసినవి ఉదాసీనంగా కదులుతున్నాయి. పాదసందర్శ నోత్సాహంతో భిన్నం కావలసిన చింత, చిక్కని చీకటిలా తన మనసును కప్పివేసింది. తన పూర్వులు స్వామి వారిని సేవించి తరించినవారు. కాని తనయందు స్వామి అనుగ్రహం ప్రసరించడం లేదు. ఎందుకు, అన్న చింతతో అలసి సొలసి వాలిపోయాడు. అతన్ని నిద్ర ఆవహించింది. అప్పుడు దత్తదేవుడు అతన్ని అనుగ్రహించే సమయమని అనుకున్నాడు. నామధారకునికి కలలో ఒక మహాపురుషుడు దర్శనమిచ్చాడు. ఆ దివ్యదర్శనంతో తన దైన్యం తొలగిపోయింది. కారుమబ్బులు తొలగగానే ఆకాశంలోని ఆప్తుడు పలకరించగా కొలనులోని కమలం పులకించి తరగలలో ఊగినట్లు అతని హృదయం ఊగిపోయింది. ఎదుట నిలిచిన దివ్యమూర్తి పాదాలపైబడి ఆ దేవుని పాదధూళి తలదాల్చాడు. బ్రహ్మానందంలో మునకలు వేశాడు. యాత్ర ముగియకముందే దారిలోనే



# నామధారకునికి సిద్ధపురుషుని దర్శనము

స్వప్నంలో దర్శనమిచ్చి బ్రహ్మానందాన్ని ప్రసాదించిన మూర్తి ఎవరు? నామధారకుడు తపించిన నృసింహ సరస్వతియేనా ? స్వామి ఏ రూపంలోనైనా సాక్షాత్కరించవచ్చు. తనకు స్వప్నంలో దర్శనమిచ్చిన మూర్తిని మళ్ళీ చూడగలనా, ఆ అతిలోకమైన ఆనందాన్ని మళ్ళీ ఒకసారి అనుభవించ గలనా అని ఆతురతతో ఉన్న నామధారకుని ఎదుట అదేమూర్తి నిలిచాడు. ఇది కలకాదు. మొదటే మెలకువలో సాక్షాత్కరిస్తే అది కలయేమోనని అనుకుంటాము. అందుకే ముందు స్వప్న సందర్శనమిచ్చి బ్రహ్మానందానుభవాన్ని ప్రసాదించి దాన్ని ధృవపరచడానికి మెలకువలో సాక్షాత్కరించాడు. మేలుకున్న నామధారకుడు 'స్వామీ తమరెవరు ?' అని అడిగాడు. ఆ సిద్ధపురుషుడు తాను శ్రీ నృసింహ సరస్వతీ స్వామి గారి శిష్యుణ్ణి అని చెప్పాడు. భగవంతుడు ఏ మూర్తితోనైనా కనిపించగలడు, ఏ రూపంలోనైనా అనుగ్రహించగలడు.

తనపై దయకలిగి తనను అనుగ్రహించడానికి వచ్చిన మహాత్ముడితడని తెలుసుకుని నామధారకుడు అడిగాడు ! 'స్వామీ, నేను శ్రీ నృసింహ సరస్వతి పాదుకలను దర్శించి తరించవలెనని తీవ్రమైన కోరికతో బయలుదేరాను. అయినా నా మనసు చింతతో నిండి



# గోకర్ణ క్షేత్ర మహాత్మ్యాన్ని వివరించే మరో కథ

మిత్రసహుడు అనే రాజు తనకు కలిగిన బ్రహ్మహత్యాపాపం తొలగగల మార్గం చెప్పమని గౌతమమునిని వేడుకున్నాడు. అందుకు గోకర్ణక్షేత్ర సందర్శనమే మార్గమని ఆ క్షేత్ర మాహాత్మ్యం గురించి ఆ ముని చెప్పిన కథ. గోకర్ణంలో ఒకనాడు ఒక చండాలస్త్రీ ముసలిది ఓర్వలేని ఆకలితో ఒక గుడి వద్ద బిచ్చము బిచ్చము అని అలమటిస్తూ ఉండింది. అసహ్యమైన ఆ ముసలిదానిని చూడడానికి కూడ యిష్టపడక జనులు తప్పుకుపోతున్నారు. ఒక తుంటరివాడు 'ఇదిగో బిచ్చము' అని ఆమె చేతిలో ఒక బిల్వదళం వేసి వెళ్ళిపోయాడు. ఆశతో తాకి ఆ గుడ్డి ముసలిది అది ఆకు అని వదలివేసింది. ఆ ఆకు పక్కనే ఉన్న ఒక శివలింగంపై పడింది. కొంత సేపటికి ఆ ముసలిది ప్రాణాలు వదిలింది. ఆరోజు మహాశివరాత్రి పర్వదినం. ఆమెను తీసుకువెళ్ళడానికి ఒకవైపు యమదూతలు, మరొకవైపు శివదూతలు వచ్చారు. ఆ ముసలిది పూర్వ జన్మలో బ్రాహ్మణకులంలో జన్మించి చిన్న వయసులో భర్తను పోగొట్టుకుని, జారిణియై శూద్రునితో విచ్చలవిడిగా తిరిగి మత్స్యమాంసాలకు వశమై అనేక పాపాలు చేసుకుని యీ జన్మలో చండాలంగా గుడ్డిదై దీనమైన బ్రతుకు బ్రతికి చనిపోయింది. కనుక దీనిని యమలోకానికి తీసుకు వెళ్ళవలెనని యమదూతలు అన్నారు. కాని శివదూతలు కాదన్నారు.



## శనివారము

## శ్రీపాద శ్రీ వల్లభులు నృసింహ సరస్వతిగా అవతరించడం

వెనుక మూర్ఖుడైన తన కొడుకుతో శ్రీపాదుల వద్దకు వెళ్ళి అంబిక తన ప్రాణత్యాగ నిర్ణయం తెలిపిన కథ విన్నాం. శివపూజలు చేసి పాపకర్మల నుండి విముక్తి పొందమని, త్రిలోకపూజ్యుడైన సుతుడు కలుగ గలడని శ్రీపాదులు ఆమెకు వరమిచ్చాడు. అంబిక నియమం తప్పక, శనిత్రయోదశి నాడు విశేషంగా శివార్చన చేసింది. మరుజన్మలో ఆమె కరంజపురంలో ఒక బ్రాహ్మణునింట జన్మించింది. పెళ్ళి యీడు రాగానే తండ్రి స్వగ్రామంలోని మాధవునకు యిచ్చి పెళ్ళి చేసాడు. వారికి కొంత కాలానికి ఒక మగపిల్లవాడు కలిగాడు. పుట్టినవాడు కెవ్వుమని ఏడ్వలేదు. ఓం ఓం అని ప్రణవం పలికాడు. అతనికి నరహరి అని పేరు పెట్టారు.

తల్లి వద్ద పాలు లేవు. పిల్లవాని పాల కొరకు పాడియావును తెమ్మన్నది ఆమె. ఇంతలో పసివాడు తల్లి ఎదపై చేతిని తాకించాడు. అద్భుతంగా తల్లి వద్ద పాలు.

పిల్లవాడు ప్రణవం తప్ప మాటలేదు. మూగవాడనుకున్నారు. ఎనిమిదేండ్ల వాడయినాడు పిల్లవాడు. ఉపనయనం చేయవలసిన వయసు. మాటలు రానివాడు మంత్రమేమి పలుకుతాడు. తండ్రి



# ధౌమ్యుని శిష్యులు, వారి గురుభక్తి

శ్రీవారు వైద్యనాథంలో ఉండగా ఒక బ్రాహ్మణుడు వారిని సందర్శించుకోడానికి వచ్చాడు. తాను చాలాకాలం ఒక గురువును సేవించానని, ఆయనయందు గురి కుదరక వదలి వచ్చానని చెప్పుకున్నాడు. శ్రీవారు అతనికి గురుభక్తి ఎటువంటిదిగా ఉండవలెనో ఒక కథ చెప్పి వివరించాడు.

ద్వాపరయుగంలో ధౌమ్యుడు అనే మునిని ముగ్గురు శిష్యులు సేవిస్తూ ఉండేవారు. వారు అరుణుడు, బైదుడు, ఉపమన్యువు. ఒకరోజు గురువు అరుణుని పిలిచి 'మన వరిమడి నీరు లేక ఎండిపోతున్నది. దానికి తగినంత నీరు పెట్టిరా' అన్నాడు. కాలువ ద్వారా మడికి నీరు పడుతున్నాడు అరుణుడు. ఇంతలో చెరువుకు గండి పడింది. నీరు పక్కకు పోకుండా అరుణుడు గండికి అడ్డు పడుకున్నాడు. తడిసి బిర్ర బిగుసుకున్నాడు కాని పట్టు వదలలేదు. చీకటిపడి ఎంతకూ శిష్యుడు యింటికి రాకపోవడంతో గురువు శిష్యుణ్ణి వెదుక్కుంటూ వచ్చాడు. 'నాయనా, అరుణా' అని పిలిచాడు. తడిసి బిగుసుకుపోయిన అరుణుడు అతి కష్టంమీద 'యిక్కడ' అనగలిగాడు. శిష్యుడు చేసినది తెలిసి అతని శ్రద్ధకు సంతోషించి గురువు అతనిని సకల విద్యాపారంగతుడవు కాగలవు అని ఆశీర్వదించి అక్కున చేర్చుకున్నాడు. అరుణుని బ్రహ్మచర్యం



## మేడిచెట్టు మహిమ

ఎన్నో పవిత్రమైన చెట్లుండగా స్వామి మేడిచెట్టు కింద వాసం చేయడంలో ఏమిటి రహస్యం ? కృతయుగంలో శ్రీ మహావిష్ణువు హిరణ్యకశిపుని సంహరించడానికి నరసింహుడై అవతరించి, ఆ రాక్షసుని తన గోళ్ళతో చీల్చి చంపిన కథ తెలిసినదే. ఆ రాక్షసుని విషం వలన శ్రీ నృసింహునికి కలిగిన ఒంటి మంటలు తొలగడానికి శ్రీ మహాలక్ష్మి మేడిచెట్టు ఆకులరసం నృసింహుని ఒంటికి పూసింది. దానితో మంటలు తగ్గినాయి. అప్పటి వారి ఆలింగనం యిద్దరికి ఆనందం కలిగించింది. శ్రీనృసింహుడు ఆ సంతోషసమయంలో ఆ మేడిచెట్టు భూలోక కల్పవృక్షమై సేవించినవారి అన్ని కోరికలు తీర్చగలదని అనుగ్రహించాడు. అదీ మేడిచెట్టు మాహాత్మ్యం. ఆ చెట్టును పూజించడం శ్రీ నరసింహుని పూజించినట్లే. ఆ చెట్టునీడన పాపముల తాపం ఉండదు.

## యోగినీగణం స్వామిని సేవించడం

స్వామివారు ఆ మేడిచెట్టు కింద ఉంటూ ఉన్న కాలంలో అమరేశ్వరం నుండి అరువదినాలుగు మంది యోగినులు నిత్యము వచ్చి ఆయనను తమ నెలవుకు తీసుకుని వెళ్ళి పూజోపచారాలు చేస్తుండేవారు. స్వామి మునుపటి వలె భిక్షకై తమ గ్రామంలోకి రాకపోవడం ఊరివారికి అర్థం కాలేదు. తెలుసుకోవాలని ప్రయత్నం చేసినవారికి భయం కలిగి



# ౨. కర్మకాండ

## సోమవారము

### అంటరానివానినోట వేదవాదం

వైడూర్యనగరమేలే ఒక తురక ప్రభువు వద్ద యిద్దరు బ్రాహ్మణులు ఆస్థానవేదాధికారులుగా కొలువుచేస్తూ ఆరాజు యిచ్చే సొమ్ముతో గర్వించి, తోడి బ్రాహ్మణులను అవమానిస్తూ, మా అంతటి వేదపండితులు లేరని చాటుకునేవారు. ఒకసారి వారు దేశమంతా తిరిగి వేదపండితులతో వాదించి వారిని వాదంలో ఓడించి జయపత్రాలు తెచ్చుకునే కోరికతో బయలుదేరారు. ఇందుకు వారు తమ ప్రభువు ఆమోదం కూడా పొందారు. బ్రాహ్మణులను పరాభవించడం తురకప్రభువుకు సంతోషమే కదా. స్వామి కార్యము స్వకార్యము సాధించడానికి బయలుదేరారు వారు. అనేక వేద బ్రాహ్మణులను వాదంలో ఓడించామని వారివద్ద నుండి జయపత్రాలు తీసుకుంటూ కుమసిగ్రామం చేరుకున్నారు. ఆ గ్రామంలోని త్రివిక్రమ భారతిని స్వామి అనుగ్రహించిన కథ విన్నాం. ఆయనను తమతో వాదానికి పిలిచారు. ఆయన తనకు వాదంలో రుచిలేదని తనను వాదంలో ఓడించినందువల్ల వారికే ఘనత కలుగబోదని అన్నాడు. కాని వారు మాతో వాదించవలసిందే లేక ఓడినట్లు ఒప్పుకుని



# 3. భక్తికాండము

## మంగళవారము

### భాస్కరయ్య భిక్ష

నృసింహ సరస్వతి స్వామి వారి భక్తులతో నిండి శ్రీ గాణగాపురం మహా పుణ్యక్షేత్రమయింది. వచ్చినవారు నేనంటే నేనని శ్రీవారికి భిక్ష సమర్పించుకుంటున్నారు. బ్రాహ్మణ సమారాధనలు బీదలకు అన్నదానాలు అంతకంతకూ ఎక్కువగా అతివైభవంగా జరుగుతున్నాయి.

భాస్కరయ్య పేద బ్రాహ్మణుడు. తానుకూడా స్వామికి భిక్షసేయవలెనని కోరిక. సోలెడు బియ్యము వాటికి సరిపడే ఉప్పు పప్పుతో శ్రీమఠానికి చేరుకున్నాడు. ప్రతిరోజు భక్తులు చేసే సమారాధనలకు స్వామితో పాటు భాస్కరయ్యను కూడా పిలిచేవారు. భాస్కరయ్య తినివచ్చి మఠంలో నిదురపోయేవాడు. తన సోలెడు బియ్యంతో స్వామిని పిలిచి ఏం సమారాధన సంతర్పణ చేయగలడు. భక్తులు భాస్కరయ్యను చూచి అవహేళన చేసేవారు. అతని సత్రం భోజనం మఠం నిద్ర చూచి.

స్వామివారు భాస్కరయ్యను అనుగ్రహించే సమయం వచ్చింది.



## స్వామితో సాలెవాని శ్రీశైలయాత్ర

గాణగాపురంలో తంతుకుడనే సాలెవాడు స్వామి భక్తుడు. నిత్యము మఠం ఊడ్చి కడిగి శుభ్రం చేసేవాడు. నదిలో స్నానం చేసి వచ్చి స్వామికి సాష్టాంగ దండ ప్రణామం చేసేవాడు. స్వామిగాక మరొక దైవం లేదని నమ్మినవాడు.

శివరాత్రి రాబోతున్నది. తంతుకుని బంధువులు శ్రీశైలం వెళుతూ తననూ రమ్మన్నారు. అందుకు అతడు నాకు మఠమే శ్రీశైలము స్వామియే మల్లికార్జునుడు. నేనెక్కడకు రాను మీరు వెళ్ళిరండి అన్నాడు. శివరాత్రినాడు ఎప్పటివలె సంగమంలో స్నానం చేసి మఠం శుభ్రం చేసి స్వామి ఎదుట చేతులు జోడ్చి నిలబడ్డాడు. నీరు కూడా త్రాగక ఉపవాసమున్నాడు. స్వామి అతనిని చూచి 'నీ బంధువులందరు శివరాత్రికి శ్రీశైలము వెళ్ళారు. నీవు కూడా వెళ్ళిఉండవలసింది' అన్నాడు. అందుకతడు, స్వామీ నీకన్న వేరుగా పరమశివుడు లేదని నమ్మియున్నాను. నాకు నీ పద సందర్శన మహాభాగ్యం చాలు' అన్నాడు. స్వామి 'శ్రీశైలం చూచావా' అని అడిగాడు. అందుకు సాలెవాని చిత్త సమాధానం చూచి స్వామి సంతోషించి అతనికి శ్రీశైల దర్శన భాగ్యం కలిగించవలెనని సంకల్పించాడు. అతనిని కళ్ళు మూసుకుని తన పాదుకలు పట్టుకోమన్నాడు. అంతే కళ్ళు తెరచేసరికి శ్రీశైలంలో ఉన్నారిద్దారు. తండోపతండాలుగా జనాలు. పాతాళగంగలో స్నానం చేసి ఆలయ



# కృషి, వ్యవసాయం, విశ్వాసము, ఫలసాయము

గాణగాపురంలో పొలం పనిచేసుకునే ఒక శూద్రుడు స్వామి భక్తులలో ముందుగా చెప్పుకోవలసినవాడు. అతడు గుత్తకు తీసుకున్న పొలం స్వామి నిత్యము స్నానానికి సంగమం వెళ్ళే దారిలోనే ఉంది. స్వామి స్నానానికి వెళ్ళే సమయం కనిపెట్టుకుని ఆ శూద్రుడు స్వామికి సాష్టాంగ నమస్కారం చేసేవాడు. ఒకరోజు మఠంలో కనిపించినపుడు స్వామి అతనితో 'నీవు నిత్యము నన్ను సేవిస్తున్నావు. నీ మనసులోని కోరిక ఏమిటి ?' అని అడిగాడు. అందుకు అతడు 'మీ దయవల్ల యీ సంవత్సరం నేను గుత్తకు తీసుకున్న పొలంలో పైరు చక్కగా వచ్చింది. నా యజమానికి యివ్వలసినది యివ్వగా నా కుటుంబానికి సరిపడు పంట వస్తుంది. స్వామి ఒక్కసారి నా పొలంలో అడుగు మోపితే నా నేల తల్లి నన్ను కరుణిస్తుంది' అన్నాడు. స్వామి అట్లాగే అన్నాడు. స్నానం కొరకు వెళుతూ ఆరోజు అతని పొలం దగ్గర ఆగాడు. పైరు కన్నుల పంటగా ఉంది. స్వామి అతనితో అన్నాడు, 'నేను చెప్పినట్లు చేస్తావా' అని. అందుకు అతడు ఏమాత్రము సంకోచం లేక 'మీ మాట నాకు వేదము' అన్నాడు. అపుడు స్వామి 'నేను స్నానం చేసి వచ్చే లోపల యీ పైరు కోయించు' అన్నాడు. మరొకడైతే ఆ మాటకు కూలబడిపోయేవాడు. పిడుగుల మూటవంటి ఆమాటకు మారు



# మహాప్రస్థానము

ముందు సంకల్పించినట్లే స్వామి గాణగాపురం నుండి శ్రీశైలం వెళ్ళడానికి ప్రయత్నాలు చేశాడు. ఆయన ప్రయత్నమంతా తన అశేష భక్తులను ఆశ్వాసించడమే. తల్లిని వదలడం బిడ్డలకు ఎంత కష్టమో, బిడ్డలను వదలి వెళ్ళడం తల్లికి అంతే కష్టం. తమ ఊరు వదలి వెళ్ళుతున్న స్వామిని చూచి భక్తులు శోకసాగరంలో మునిగి తేరుకోలేక ఉన్న స్థితిలో స్వామి తను గుప్తరూపంలో గాణగాపురంలోనే ఉంటానని, తన పాదుకలను అక్కడే ఉంచగలనని, వాటిని భక్తితో పూజించి సంగమంలో స్నానం చేసి అశ్వత్థ ప్రదక్షిణలు చేసినవారికి తను తప్పక దర్శనమిస్తానని హామీ యిచ్చాడు. భక్తులను బాధపడవద్దు అని చెప్పి శ్రీశైల యాత్రకై కదిలాడు. స్వామి కనిపించినంత దూరం అశేష భక్తజనం ఆయనను చూస్తూ ఉండిపోయారు. నీరు నిండిన కళ్ళతో కనుమరుగైన స్వామి తన మాటయందు వారికి నమ్మకం కుదరడం కొరకు మళ్ళీ కనిపించి అంతట్లో అదృశ్యుడైనాడు.

స్వామి వెంట శ్రీశైలము వెళ్ళినవారు నలుగురు శిష్యులు - నందిశర్మ, నరహరి, సాయందేవుడు, సిద్ధ పురుషుడు, అంటే యీ గురుచరిత నామధారకునికి వినిపించిన మహాత్ముడు. శ్రీశైలంలోని పాతాళగంగ చేరి స్వామి శిష్యులతో తనకు అరటియాకులతో పూలతో ఆసనం సిద్ధం చేయమని ఆదేశించాడు. పాతాళగంగలో పద్మాసనంపై కూర్చున్న స్వామి ఆపాతాళనభస్థలాంతభువనబ్రహ్మాండమంతా పొంగి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Guru+Charitra+Parayana+Granthamu**

* * *